ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.13.02.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వక్ఫ్ సవరణ బిల్లు 2024 పై సంయుక్త కమిటీ నివేదికపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య లోక్‌సభ ఈ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. కాగా 2025 ఆదాయపు పన్ను బిల్లును కేంద్ర ప్రభుత్వం ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెడుతుంది.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు దేశాల పర్యటనలో భాగంగా ఈ ఉదయం ఫ్రాన్స్ నుంచి అమెరికాలోని వాషింగ్టన్ డిసికి చేరుకున్నారు.
3. ఈ రోజు ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
4. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో - భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా - త్రివేణి సంగమం చేరుకునేందుకు వీలుగా ఇ-రిక్షాలు, ఆటో రిక్షాలతో పాటు – నిరంతరం అందుబాటులో ఉండే షటిల్ బస్సులు ఏర్పాటు చేశారు.

---------------------------

**PARL -ADJOURN**

వక్ఫ్ సవరణ బిల్లు 2024 పై సంయుక్త కమిటీ నివేదికపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య లోక్‌సభ ఈ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది.

ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు, కాంగ్రెస్, డిఎంకె, సమాజ్‌వాదీ పార్టీతో సహా ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించారు. స్పీకర్ ఓం బిర్లా - సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ప్రతిపక్ష సభ్యులకు పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికి వారు గందరగోళం కొనసాగించడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

ఇలా ఉండగా రాజ్యసభలో ప్రతిపక్షాల గందరగోళం మధ్య వక్ఫ్ సవరణ బిల్లుపై సంయుక్త కమిటీ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు, బిజెపి ఎంపి డాక్టర్ మేధా విశ్రామ్ కులకర్ణి - నివేదిక కాపీని రాజ్యసభ సభలో ప్రవేశపెట్టారు. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండగా, సభను సజావుగా కొనసాగించడానికి సహకరించాలని - ఛైర్మన్ జగదీప్ దన్కడ్ వారిని కోరినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో సభను ఉదయం 11.20 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

---------------------------

**NT. LS-INCOME TAX BILL**

2025 ఆదాయపు పన్ను బిల్లును కేంద్ర ప్రభుత్వం ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెడుతుంది. ఆదాయపు పన్నుకు సంబంధించిన చట్టాన్ని ఏకీకృతం చేయడం, సవరించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ బిల్లును సభా వ్యవహారాల జాబితాలో చేర్చారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తమ బడ్జెట్ ప్రసంగంలో - కొత్త ఆదాయపు పన్ను బిల్లును తీసుకువస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే...

ఏటా 12 లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్న వ్యక్తులు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కూడా మంత్రి ప్రకటించారు.

**NSD**

---------------------------

**PM Modi arrives**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు దేశాల పర్యటనలో భాగంగా ఈ ఉదయం ఫ్రాన్స్ నుంచి అమెరికాలోని వాషింగ్టన్ డిసికి చేరుకున్నారు. అమెరికాలో భారత రాయబారి - వినయ్ మోహన్ క్వాత్రా - ఇతర అధికారులు - విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి స్వాగతం పలికారు. మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

**NEWSONAIR**

---------------------------

## PM- TULSI GABBARD

కాగా అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ టుల్సి గబ్బార్డ్ ఈరోజు వాషింగ్టన్ డీసీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఈ సమావేశంలో గబ్బార్డ్ తో గతంలో జరిగిన సంభాషణలను ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు. ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, సైబర్ భద్రత, వ్యూహాత్మక  నిఘా భాగస్వామ్యంలో - ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించడంపై చర్చలు జరిపారు. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై కూడా వారు అభిప్రాయాలను పంచుకున్నారు.

**NSD**

--------------------------

## WORLD RADIO DAY

ఈ రోజు ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. రేడియో ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, రేడియో ద్వారా సమాచారాన్ని పొందేలా వారిని ప్రోత్సహించేందుకు - ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13వ తేదీన ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జరుపుకుంటారు. "రేడియో - వాతావరణ మార్పు" అనేది ఈ ఏడాది ఇతివృత్తం. శాశ్వతమైన, బహుముఖమైన, విస్తృతమైన సమాచారాన్ని అందుకునేందుకు ఇదొక మంచి అవకాశమని యునెస్కో డైరెక్టర్ జనరల్ - ఆడ్రీ అజౌలే - ఒక సందేశంలో పేర్కొన్నారు.

ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా ప్రసార భారతి ఛైర్మన్ - నవనీత్ కుమార్ సెహగల్ - తమ సందేశంలో వార్తలు, సమాచార వ్యాప్తి ద్వారా, దేశ సాంస్కృతిక, ఆర్థికాభివృద్ధిలో - రేడియో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. బహుజన హితాయ - బహుజన సుఖాయ అనే నినాదంతో ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో నెట్‌వర్క్ గా పేరొందిన ఆకాశవాణి - దేశ ప్రజలకు చేరువవుతోందని అన్నారు.

**---------------బైట్ నవనీత్ కుమార్ సెహగల్ ---------**

ప్రసార భారతి సీఈఓ గౌరవ్ ద్వివేది మాట్లాడుతూ.. ఆకాశవాణి దేశ సుసంపన్నమైన సంస్కృతి, సంప్రదాయాలను ప్రసారం చేస్తూ, దేశ శాస్త్రీయ పురోగతిలో ప్రజలను అనుసంధానం చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా శ్రోతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దైనందిన జీవితంలో ఆకాశవాణి ప్రస్తావించని అంశం ఏదీ లేదని కూడా ఆయన పేర్కొన్నారు.

--------------బైట్ సీఈఓ గౌరవ్ ద్వివేది -----------

ప్రపంచ రేడియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ప్రగ్యా పాలివాల్ గౌర్ మాట్లాడుతూ.. దాదాపు తొమ్మిది దశాబ్దాల నుండి సమాచారం, విద్య, వినోదంతో - ఆకాశవాణి - శ్రోతలకు చేరువవుతోందని అన్నారు.

---------------బైట్ డాక్టర్ ప్రగ్యా పాలివాల్ గౌర్ ---------------

**NSD**

---------------------------

**PM Modi World Radio Day**

ఈరోజు ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. రేడియో - అనేక మందికి సమాచారం అందిస్తుందని, స్ఫూర్తి కలిగిస్తుందని సోషల్ మీడియా పోస్ట్ లో  ప్రధానమంత్రి అన్నారు. వార్తలు, సంస్కృతి, సంగీతం, కథలు చెప్పడం నుంచి అనేక సృజనాత్మక సమాచారన్ని అందించే శక్తివంతమైన మాధ్యమం రెడియో అని మోదీ అన్నారు. ఈ నెల 23న ప్రసారం అయ్యే మన్ కీ బాత్ కార్యక్రమం కోసం తమ ఆలోచనలను, సూచనలను పంచుకోవాలని ప్రధానమంత్రి దేశ ప్రజలను కోరారు.

**NEWSONAIR**

---------------------------

**MAHAKUMBH - TRANSPORTATION**

ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో - భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా - త్రివేణి సంగమం చేరుకునేందుకు వీలుగా ఇ-రిక్షాలు, ఆటో

రిక్షాలతో పాటు – నిరంతరం అందుబాటులో ఉండే షటిల్ బస్సులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పోలీసు అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో పోలీసు కమిషనర్ నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కొత్త ట్రాఫిక్ ఏర్పాట్లతో భక్తులు ఎక్కువ దూరం నడవాల్సిన అవసరం లేకుండానే - త్రివేణి సంగమానికి చేరుకోవచ్చు. పార్కింగ్ స్థలాల నుండి సంగమం వరకు నడిచి వెళ్లే భక్తులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రయాగ్‌రాజ్ జిల్లా మేజిస్ట్రేట్ - రవీంద్ర మదంద్ తెలిపారు.

**NSD**

---------------------------

**VAISHNAW - RAILWAY MAHAKUMBH**

రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌తో కలిసి నిన్న న్యూఢిల్లీ రైల్ భవన్ లో ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్ల ప్రయాణికుల రద్దీ నిర్వహణ పరిస్థితిని సమీక్షించారు. యాత్రికుల కోసం అన్ని మార్గాలలో రైళ్లు అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు ప్రయాగ్‌రాజ్ డివిజన్‌కు అవసరమైన అదనపు రైళ్లను నడపాలని ఆదేశించినట్లు కూడా మంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------------

## IMD- WEATHER

రేపు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలలో ఉరుములు, మెరుపులతో కూడిన తెలికపాటి వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత

వాతావరణ శాఖ తెలియజేసింది. నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింలలో కూడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD పేర్కొంది. శనివారం వరకు ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింతో సహా పలు ప్రాంతాలలో తెల్లవారుజామున దట్టమైన పొగమంచు ఆవరించుకునే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**PARAS DP-I 13.02.2025**

**PM- TULSI GABBARD**

U.S. Director of National Intelligence, Tulsi Gabbard, called on Prime Minister Narendra Modi in Washington DC today. During the meeting, the Prime Minister fondly recalled his earlier interactions with Ms Gabbard. The discussions touched on enhancing bilateral intelligence cooperation, particularly in counter-terrorism, cybersecurity, emerging threats, and strategic intelligence sharing. They also exchanged views on regional and global developments of mutual interest, reaffirming their commitment to a secure, stable, and rules-based international order.

**<><>RAHISUDDIEN/0850**

# PM World Radio Day

Prime Minister Narendra Modi has extended his greetings on World Radio Day today. In a social media post, the Prime Minister said that Radio has been a timeless lifeline for several people, which informs, inspires and connects people. He added that from news and culture to music and storytelling, Radio is a powerful medium that celebrates creativity. Mr. Modi also complimented all those associated with the world of radio.

The Prime Minister has also invited countrymen to share their ideas and inputs for the upcoming MannKiBaat program, which will take place on the 23rd of this month.

**PARAS MP-I 13.02.2025**

**WORLD RADIO DAY (MUST FOR AAJ SAVERE & MORNING BULLETINS )**

Today is World Radio Day. Every year on 13th February, World Radio Day is observed to raise awareness among the people about the importance of radio and to encourage access to information through radio. It is also a day to remember the unique power of radio which touches lives and brings people together from every corner of the globe. This year the theme of the World Radio Day is - Radio and Climate Change.

In her message on World Radio Day, Director General of UNESCO Audrey Azoulay said, World Radio Day is an opportunity to celebrate this enduring, versatile and widely accessible means of communication. She said, this year, we are paying tribute to the different ways in which radio serves as a tool for adapting to and mitigating the effects of climate disruption in the rapidly changing world.

In his message on World Radio Day, Chairman of Prasar Bharati Navneet Kumar Sehgal said, through dissemination of news and information, radio has an important role in cultural and economic

development of the nation. He said, with the motto of Bahujan Hitaya Bahujan Sukhaya, Akashvani which is the biggest radio network in the world, is reaching the people of the country.

**(BYTE : CHAIRMAN PRASAR BHARATI)**

Greeting listeners, Chief Executive Officer of Prasar Bharati Gaurav Dwivedi said, on one hand, Akashvani has been a carrier of India's rich culture and traditions and on the other, it has connected people at large with the journey of scientific progress in India. He said, there is hardly an aspect of daily life that has been left untouched by Akashvani.

**(BYTE : PRASAR BHARATI CEO)**

Conveying her greeting on World Radio Day, Director General of Akashvani Dr Pragya Paliwal Gaur said, since nearly nine decades Akashvani is reaching the listeners with information, education and entertainment.

**(BYTE : DG AKASHVANI)**

**<><>ANUPAM/0307**

**PARAS:AK MP-I 13.02.2025**

**MAHAKUMBH - TRANSPORTATION**

To ensure smooth travel of devotees in the Prayagraj Mahakumbh, shuttle buses will now be available along with e-rickshaws and auto rickshaws to reach Sangam without hassle. This decision was taken earlier in a meeting held by the Police Commissioner with police officers and other senior officials. A report:

**[ V/C - Adarsh / Abhishek - mail]**

***With the new traffic arrangement in Mahakumbh, devotees will have more convenient options to reach Sangam and people will not have to walk great distances. Prayagraj District Magistrate Ravindra Madand (रविंद्र मादंड) said that this decision was introduced keeping in mind the convenience of the devotees who earlier had to walk a lot from the parking lots to Sangam. These vehicles will provide easy transportation of devotees to GT Jawahar.***

***The District Magistrate informed that from today, all offices and establishments in the city will be open. Traffic arrangements are being introduced to maintain a seamless commute. Meanwhile, in***

***anticipation of a huge number of devotees coming on Friday and the weekend, the administration has also prepared a special traffic plan.***

***Regarding the CBSE and ICSE board examinations starting from Friday, Mr Madand said that the traffic system will be specially monitored for convenience of the candidates. He appealed to the students to depart early for the examination center and use their personal two-wheelers to avoid traffic. With Abhishek Kapil, Adarsh for Akashvani News, Prayagraj.***

---

<><>**ADARSH/ABHISHEK/MAIL/0309 HRS**

**PARAS MP-I 13.02.2025**

**IMD- WEATHER**

India Meteorological Department (IMD) has forecast light rainfall and snowfall accompanied with thunderstorms over Arunachal Pradesh, Assam and Meghalaya till tomorrow, and heavy rainfall in some parts of Arunachal Pradesh today. IMD said that light rainfall is also likely over Nagaland, Manipur, Mizoram, Tripura and Sub-Himalayan West Bengal and Sikkim till tomorrow.

The weather agency said that a western disturbance is seen as a cyclonic circulation over Jammu-Kashmir and neighbourhoods in lower tropospheric levels. IMD said that dense fog conditions are very likely to continue to prevail during early morning hours in isolated pockets of Sub Himalayan West Bengal and Sikkim till Saturday.

Meanwhile, some parts of Delhi-NCR witnessed gutsy wind in the early hours of this morning.

**<><>RAHISUDDIEN/0706**

## PM Modi Arrives

After his successful visit to France, Prime Minister Narendra Modi reached Washington DC in the wee hours today in the second leg of his two-nation tour where he will hold bilateral talks with US President Donald Trump. India’s Ambassador to the US Vinay

Mohan Kwatra and other officials welcomed Prime Minister Modi at the airport. Members of the Indian community braved the harsh winters and gathered outside Blair House to welcome Mr. Modi who is among the first few world leaders to visit the United States following the inauguration of the US President. Before departing for his visit, Mr Modi noted that his visit to the US would be an opportunity to build on the successes of collaboration in his first term and develop an agenda to further elevate and deepen the partnership between the two nations.

**SINGHAL::DIVYA DPP 13.02.2025**
**PARL -ADJOURN**

The Lok Sabha has been adjourned till 2 PM amidst uproar by the opposition members over the Joint Committee Report on the Waqf (Amendment) Bill 2024. The report is scheduled to be tabled in the House today. When the House met this morning, the opposition members including the Congress, DMK and Samajwadi Party created a ruckus.

Speaker Om Birla repeatedly urged the opposition members to allow the House to take up listed business. He said he will allow the members to speak once the report is tabled. Mr Birla added that the Question Hour is important and creating uproar is not appropriate. As pandemonium continued, the Speaker adjourned the House till 2 PM.

Meanwhile, the Joint Committee report on the Waqf Amendment Bill has been tabled in the Rajya Sabha amidst opposition uproar.

When the House met this morning, BJP MP, Dr Medha Vishram Kulkarni tabled a copy of the report in the Upper House. As the opposition members continued with their sloganeering, Chairman Jagdeep Dhankhar urged them to allow the House to function, but in vain. Later, he adjourned the House for a brief period till 11.20AM.

**<><> Parliament Team 1132 hrs**

**NT. LS-INCOME TAX BILL**

The Income-Tax Bill, 2025 is scheduled to be introduced in the Lok

Sabha tomorrow. The Bill, which is aimed at consolidating and amending the law relating to income-tax, has been listed in the business of the House. In her Budget speech, Finance Minister Nirmala Sitharaman had announced to bring to a new Income Tax Bill. She had also announced that individuals earning up to 12 lakh rupees annually will pay no income tax.

**The Report of the Joint Committee on the Waqf (Amendment) Bill, 2024 is also scheduled to be tabled in the Lok Sabha and Rajya Sabha tomorrow, which is the last day of first part of Budget Session of Parliament.<><>**

**ANUPAM/DIWAKER/2352**

**PARAS** **NP-I**

**12.02.2025**

**VAISHNAW-RAILWAY MAHAKUMBH**

Railway Minister Ashwani Vaishnaw along with CEO and Chairman Railway Board Satish Kumar today reviewed crowd management situation of Prayagraj Railway stations in the war room at Rail Bhavan in New Delhi. The Minister instructed officials to ensure that trains are made available for pilgrims in all directions. He also mentioned that the Prayagraj division has been directed to run extra trains as needed to ease passenger congestion while ensuring passenger comfort in the holding areas.

**ANUPAM/2202**